# Social Paper - II

**Time : $2\frac{1}{2}$ Hours]** **PARTS – A & B** **[Max. Marks : 50**

***Instructions :***

1. Answer the questions under **PART - A** on a separate answer book.
2. Write the answers to the questions under **PART - B** on the question paper itself and attach it to the answer book of **PART – A.**
3. Attach the given outline Map of **India** with the answer book of **PART - A.**

**Time : 2 Hrs. ]** **PART - A** **[ Marks : 35**

## SECTION - I

**5 × 2 = 10**

**సూచన :** ప్రతి గ్రూపు నుండి కనీసం రెండింటికి తక్కువ లేకుండా ఎంచుకొని ఏవైనా **5** ప్రశ్నలకు జవాబులు రాయుము.

### Group – A

1. జీవ కాలువలకు, వరద కాలువలకు గల తేడా ఏమిటి ?
2. ఎగుమతులు, దిగుమతులలో సమతుల్యత లేనిచో ఏమగును ?
3. హరిత విప్లవం అనగానేమి ?
4. 'తిరుపతి భారతదేశంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో ఒకటి' ఎందువలన ?

### Group – B

5. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అంటే ఏమిటి ?
6. ద్రవ్యోల్బణం అనగానేమి ? దాని ఫలితం ఏమిటి ?
7. ఆర్థిక వ్యవస్థలో ఎన్ని రకాలైన వృత్తి రంగాలున్నాయి ? అవి ఏవి ?
8. ప్రణాళిక అంటే ఏమిటి ? దాని ముఖ్య లక్షణం పేర్కొనండి.

## SECTION - II

**4 × 1 = 4**

**సూచన :** ఈ క్రింది వానిలో ఏవేని నాలుగు ప్రశ్నలకు ఒకటి లేక రెండు వాక్యాలలో సమాధానాలను రాయుము.

9. హిమాలయాలు అని వేనిని అందురు ?
10. మృత్తికా క్రమక్షయం అని దేనినంటారు ?
11. ఇంధన ఖనిజాలని వేటిని అంటారు ? ఒక ఉదాహరణనిమ్ము.
12. పట్టణీకరణకు సూచిక ఏది ?
13. భారత ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్న ముఖ్యమైన సమస్యలేవి ?
14. వృత్తి వ్యవస్థలో తృతీయ ఆర్థిక రంగం అంటే ఏమిటి ?

## SECTION - III

**4 × 4 = 16**

**సూచన :** ప్రతి విభాగము నుండి రెండు ప్రశ్నలకు తక్కువ లేకుండా ఎంపిక చేసుకొని ఏవేని **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలను రాయుము.

### Group – A

15. వర్షపాతం – సమస్యలు గురించి క్లుప్తంగా వివరింపుము.
16. భారతదేశంలో జనాభా విస్ఫోటనానికి గల కారణాలేవి ?
17. భారతదేశంలో నీటిపారుదల సౌకర్యాలకు ప్రాధాన్యత ఎందుకు ఇవ్వాలి ?
18. అహ్మదాబాద్ – బరోడా ప్రాంతాన్ని భారతదేశంలోని ప్రధాన పారిశ్రామిక ప్రాంతాలలో ఒకటిగా ఎందుకు గుర్తించవచ్చు ?

www.eenadupratibha.net

## Group - B

19. విభిన్న ఆర్థిక వ్యవస్థలను వివరించండి.
20. అనిచ్ఛాపూర్వక, స్వచ్ఛంద నిరుద్యోగాల భేదాన్ని తెలియజేయండి. భారతదేశానికి సంబంధించి ప్రచ్ఛన్న నిరుద్యోగం ఎలా విస్తరిస్తుందో వివరించండి.
21. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సేవారంగం ప్రాముఖ్యతను వివరింపుము.
22. భారతదేశంలో ప్రణాళికల ద్వారా పొందిన ముఖ్యమైన ప్రయోజనాలేవి ?

## SECTION - IV

1 × 5 = 5

సూచన : మీకివ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

23. **Group 'A'**

1. భోపాల్ 2. తపతి నది 3. అండమాన్, నికోబార్ దీవులు 4. అరేబియా సముద్రం 5. ఆల్పైన్ అడవులు

(లేదా)

**Group 'B'**

1. పుదుచ్చేరి 2. 9వ నెంబరు జాతీయ రహదారి 3. హైదరాబాదు - చెన్నై రైలు మార్గం 4. ఊటీ
5. ఆంధ్రప్రదేశ్‌లో బంగారం దొరకు ప్రదేశాలు

---

**Time : 30 Minutes]** **PART - B** **[ Marks : 15**

**Note : ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాసి ప్రధాన సమాధాన పత్రంతో జతచేయండి.**

సూచనలు :
1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు $^1/_2$ మార్కు
3. 1 నుండి 10 ప్రశ్నల వరకు సమాధానములు A, B, C, D ల క్రింద ఇవ్వబడ్డాయి. సరియైన సమాధానమును సూచించు అక్షరాన్ని ( A, B, C, D ) గడిలో వ్రాయాలి.
4. కొట్టివేసి రాయడం, దిద్దడం అంగీకరింపబడదు.

---

**I.** సరియైన సమాధానమును ఎన్నుకొని ప్రక్కన గల కుండలీకరణములో వ్రాయండి. **$10 \times {}^1/_2 = 5$**

1. పాకిస్తాన్ దేశంతో సరిహద్దును పంచుకొన్న రాష్ట్రాలు ( )
A) గుజరాత్, మహారాష్ట్ర B) రాజస్థాన్, పంజాబ్
C) పంజాబ్, ఒరిస్సా D) జమ్ము మరియు కాశ్మీర్, కర్ణాటక

2. ద్వీపకల్పంలో రెండవ పెద్ద నది ( )
A) కృష్ణా B) గోదావరి
C) మహానది D) కావేరి

3. ఉష్ణమండల శుష్క ఆకురాల్చు అడవుల ఉనికి ( )
A) పశ్చిమబెంగాల్ B) ఒరిస్సా
C) హిమాలయాలు D) మహానది

4. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా ( )
A) 6.63 కోట్లు B) 6.80 కోట్లు
C) 7.02 కోట్లు D) 7.57 కోట్లు

5. భారతదేశం దిగుమతి చేసుకొను వస్తువులలో సింహభాగం
A) పెట్రోలియం B) వ్యవసాయోత్పత్తులు ( )
C) ఉత్పాదక వస్తువులు D) రవాణా పరికరాలు

6. అనిచ్ఛాపూర్వక, స్వచ్ఛంద నిరుద్యోగుల మధ్య భేదాన్ని మొదట గుర్తించిన వాడు ( )
A) డి.ఆర్.గాడ్గిల్ B) జె.యమ్. కీన్స్
C) దాదాభాయి నౌరోజి D) లార్డ్ కార్న్‌వాలీస్

7. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ( )
A) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ
B) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ
C) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
D) పై మూడు కలిసిన ఆర్థిక వ్యవస్థ

8. 1994 టెలికమ్యూనికేషన్ విధానం ఈ క్రింది విధంగా ప్రతిపాదించింది. ( )
A) ఉపాధి పెంచటం
B) కేబుల్ లైన్సు పెంచటం
C) ప్రైవేటు పెట్టుబడి పెంచటం
D) విదేశీ పెట్టుబడి తగ్గించటం

9. 'మౌలిక పరిశ్రమ'కు ఒక ఉదాహరణ ( )
A) టైర్ల పరిశ్రమ B) సిమెంటు
C) పెట్రోలియం ఉత్పత్తులు D) యంత్ర సాధనాలు

www.eenadupratibha.net

10. దేశంలో ద్రవ్య సరఫరా, క్రెడిట్ అధీనంలో ఉందు సంస్థ
A) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ( )
B) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
C) ఆర్థిక మంత్రిత్వశాఖ
D) ప్రధానమంత్రి

**II. ఈ క్రింది ఖాళీలను సరియైన పదములతో పూరింపుము.** **$10 \times {}^1/_2 = 5$**

11. ఉత్తరప్రదేశ్ రాజధాని ................................
12. ఋతు పవనారంభం మొదటగా ............ లోని తీర ప్రాంతాలలో జరుగుతుంది.
13. ...... మృత్తికలకు తేమను నిల్వ ఉంచుకొనే శక్తి ఉన్నందు వలన ఇవి అనార్ద్ర వ్యవసాయానికి చాలా అనుకూలం.
14. కృత్రిమ నౌకాశ్రయం ...................
15. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉపయోగించుకొనే బహుళార్థ సాధక పథకం ..........................
16. ఆదాయంలోని అసమానతలను కొలుచు రేఖ ...........
17. నిర్మాణ సంబంధమయిన ద్రవ్యోల్బణం .............. లో విజృంభించి ఉంది.
18. ........... రంగంలో శ్రామిక శక్తి ఉపాధి కల్పన జరిగితే ఆధునికీకరణంగా గుర్తించవచ్చు.
19. .................. సాధించాలన్నది మూడో పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం.
20. భారతదేశంలో ప్రణాళికా సంఘం ఏర్పడిన సంవత్సరం ...........................

**III. ఈ క్రింది వానిని జతపరచుము.** **10 × 1/2 = 5**

| GROUP - A | | GROUP - B |
|---|---|---|
| 21. దీవి | ( ) | A) నర్మద |
| 22. పశ్చిమంగా ప్రవహించే నది | ( ) | B) సికింద్రాబాద్ |
| 23. వేసవి స్థావరం | ( ) | C) అగ్గిపెట్టెల పరిశ్రమ |
| 24. దక్షిణ మధ్య రైల్వే | ( ) | D) హైదరాబాద్ |
| 25. అటవీ ఆధార పరిశ్రమ | ( ) | E) సిమెంటు |
| | | F) సిమ్లా |
| | | G) పాంబన్ |
| | | H) గోదావరి |

| GROUP - A | | GROUP - B |
|---|---|---|
| 26. ఆర్థిక పీల్చివేత | ( ) | A) దాదాభాయి నౌరోజీ |
| 27. కాస్ట్ - పుష్ ద్రవ్యోల్బణం | ( ) | B) పెట్టుబడి వ్యయం పెరగడం |
| 28. వినియోగదారుల వస్తువుల పరిశ్రమ | ( ) | C) ప్లాస్టిక్ పై ఆధారపడ్డ పరిశ్రమలు |
| 29. మొదటి పంచవర్ష ప్రణాళిక | ( ) | D) విద్య |
| 30. కనీస మౌలిక సేవ | ( ) | E) వ్యవసాయం |
| | | F) ఎలక్ట్రానిక్ వస్తువులు |
| | | G) సాధారణ ధరల స్థాయి స్థిరంగా పెరగటం |
| | | H) డి.ఆర్.గాడ్గిల్ |

www.eenadupratibha.net